


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం
17 అక్టోబర్ 2025 పేజీలు : 08


# ఆక్రమణలు తొలగింపు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో స్థానిక 30, 31వ డివిజన్లు పొదలకూరు రోడ్డు, కొత్తూరు ప్రాంతాలలో రోడ్లను ఆక్రమించి నిర్మించిన ఇండ్లు, దుకాణాలను గురువారం తొలగించారు. అదేవిధంగా స్థానిక సుబేదార్‌పేట నక్కలోళ్ళ సెంటర్ ప్రాంతంలో రోడ్లను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది తొలగించారు. అనుమతులు లేకుండా స్థానిక చిల్డ్రన్స్ పార్క్ ఎదురుగా ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాన్ని టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది తొలగించారు. అనుమతులు లేని నిర్మాణాలు, డ్రైను కాలువలు, రోడ్లను ఆక్రమిస్తూ ఏర్పాటు చేసిన ఇండ్లు, దుకాణాలను తప్పనిసరిగా తొలగించి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు. స్థానిక ట్రంకు రోడ్డు లక్కీ షాపింగ్ మాల్ ప్రాంతంలో డ్రైనేజీ కాలువలపై నిర్మించిన కట్టడాలను టౌన్ ప్లానింగ్ అధికారులు జేసీబీ యంత్రాలతో కూల్చి వేశారు.

# 2.0 సంస్కరణలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయి

- జీఎస్టీ తగ్గింపుతో ట్రక్కులు, డెలివరీ వ్యాన్లు వంటి వాహనాల కొనుగోలుపై 28 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గింది
- ట్రాన్స్‌పోర్ట్ వాహనాల ఇన్సూరెన్స్‌పై గతంలో ఉన్న 18 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించారు
- రవాణా ఖర్చులు కూడా తగ్గడంతో సరకుల ధరలు కూడా తగ్గుతాయి
- జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గి వ్యాపారస్థులు, వినియోగ దారులు సంతోషంగా ఉన్నారు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

జీఎస్టీ 2.0 సంస్కరణలతో వస్తు రవాణాలో కీలక పాత్ర పోషించే వాహనాల కొనుగోలు, మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గడంతో సరుకుల రవాణా ఖర్చులు తగ్గి నిత్యావసర సరకుల ధరలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జీఎస్టీ అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని వినియోగ వస్తువుల ధరలు పెరగడం, తగ్గడంలో రవాణా రంగం పాత్ర గురించి ఈ సందర్భంగా ఆమె గణాంకాలతో సహా వివరించారు. కేవలం గూడ్స్ ట్రాన్‌పోర్ట్ రంగమే కాకుండా బస్సులు, మినీ బస్సుల కొనుగోలుపై గతంలో 28 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గడంతో ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ రంగానికి కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. జీఎస్టీ 2.0 సంస్కర ణలు లాజిస్టిక్ రంగానికి వరం లాంటివన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ట్రాక్టర్ల తగ్గడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఒక ట్రాక్టర్ కొనే రైతు రెండవ ట్రాక్టర్ కొనేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ట్రాన్స్‌పోర్ట్ వాహనాల ఇన్స్యూరెన్స్‌పై గతంలో ఉన్న 18 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించడం శుభ పరిణామమన్నారు. అన్ని రకాల వస్తువులపై ధరలు తగ్గించి ప్రజల కొనుగోలు శక్తి పెంచి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్న ప్రధాన మంత్రి మోడీకి, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి



-మిగతా 2లో

## సరికొత్త ఆలోచనలతో.. రైతు ఉత్పత్తి సంఘాలను బలోపేతం చేసుకోవాలి



- ఆధునిక సాంకేతికత, వ్యవసాయ యాంత్రీకరణను అందిపుచ్చుకుంటే మంచి ఫలితాలు
- డిసెంబరు 15 నాటికి పూర్తిస్థాయిలో ఎఫ్‌పివోలు (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్) తయారుకావాలి
- ప్రభుత్వపరంగా సంపూర్ణ సహకారం అందిస్తాం
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సందేశాత్మక వీడియోల ద్వారా రైతులను చైతన్యపరచిన కలెక్టర్

జిల్లాలో వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, యంత్రీకరణను సమ్మిళితం చేసుకుంటూ సరికొత్త ఆలోచనలతో రైతు ఉత్పత్తి సంఘాలను బలోపేతం చేసుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు.

వివరాలు 2లో

## కూటమి పాలనలో.. గ్రామ గ్రామాన మద్యం దుకాణం వీధి వీధిన బెల్ట్‌షాపు



2 లో

- ప్రజలను బలిగొంటున్న నకిలీ మద్యం
- సీట్ కాదు.. సీబీఐ విచారణ చేపట్టాలి : వైసీపీ నేతలు

## చిన్న బజార్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ డా.అజిత వేజెండ్ల



నగరంలోని వన్‌టౌన్ చిన్న బజార్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్‌స్టేషన్ పరిధులు, భౌగోళిక స్థితిగతులు, పరిసరాలను, పోలీస్ స్టేషన్ మ్యాప్స్, చార్ట్‌లను, స్టేషన్ పరిధిలో ఉన్న నేర, శాంతి భద్రతల పరిస్థితులను పరిశీలించారు.

వివరాలు 2లో

## కూటమి పాలనలో.. గ్రామ గ్రామాన మద్యం దుకాణం

# వీధి వీధిన బెల్ట్‌షాపు

ప్రజలను బలిగొంటున్న నకిలీ మద్యం
సిట్ కాదు.. సీబీఐ విచారణ చేపట్టాలి
వైసీపీ నేతలు డిమాండ్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామ గ్రామ మద్యం దుకాణాలు, వీధి వీధికో బెల్ట్ షాపుల మద్యం ఏరులై పారు తుందని, దీంతో పాటు నకిలీ మద్యం తయారు చేసి విక్రయిస్తుండడం ప్రజలను బలిగొంటుందని వైఎస్ఆర్ సీపీ నాయకులు పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను హరిస్తున్న టీడీపీ నేతల వైఖరి, కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతి రేకంగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనలతో నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ నాయకులు స్థానిక ఎక్సైజ్ కార్యా లయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి ఎక్సైజ్ సీఐకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీడీపీ ఆధ్వర్యంలో నకిలి మద్యాన్ని ఒక కుటిర పరిశ్రమగా తయారు చేశారన్నారు. మద్యపాన ప్రియుల ఆరోగ్యానికి తూట్లు పొడిచేలా మంచి నీటి కంటే ఎక్కువగా మద్యాన్ని పారించే విధంగా రాష్ట్రంలో మద్యం పాలసీని తీసుకొచ్చారని మండిపడ్డారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మద్యం పాలసీ పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశ్యంతో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వ రంగంలో అబ్కారీ శాఖను కొనసాగించి దఫదఫాలుగా మద్యం షాపులను నియంత్రించే చర్యలు తీసుకున్నారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ రాష్ట్రంలో మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని, నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలను హరిస్తున్నారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా ఎక్కడిక్కడ ఏర్పాటు చేశారని, కూటమి ప్రభుత్వ అండతో సరఫరా చేస్తున్న కల్తీ మద్యం కారణంగా ప్రాణాలు కోల్పోతున్న వారి కుటుంబాలకు దిక్కెవరని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందని హడావుడి చేసిన కూటమి నాయకులు ఇప్పుడు బయటపడిన కల్తీ మద్యం కుటీర పరిశ్రమలపై సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సిట్ విచారణకు ఆదేశించామని చెప్పారని, అయితే సిట్ విచారణ కాదు సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తు న్నామన్నారు.

కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, వైఎ స్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, బూత్ కమిటిల జిల్లా అధ్యక్షుడు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్లు పులగం శంకర్ రెడ్డి, బిజివేముల పిచ్చిరెడ్డి, చెన్ను వెంకటేశ్వ రరెడ్డి, కంటాబత్తిన రఘునాధరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి పులిమి రమేష్ రెడ్డి, బట్రెడ్డి జనార్ధన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ దేవసహాయం, కౌన్సిలర్ కొండా స్వరూపరాణి, నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు ఇందూరు సురేంద్రరెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, ఆంద్రా సుబ్బారెడ్డి, వెంగళరెడ్డి, డి.మధు సూధన్ రెడ్డి, రోశిరెడ్డి, కల్పనా రెడ్డి, ఫణికుమార్ రెడ్డి, సూరి, మదన్‌మోహన్‌రెడ్డి, బొడ్డు గిరిబాబు, బత్తిన నారాయణ, నందవరం ప్రసాద్, మునీర్, జమ్రు, మీరా మొహిద్దీన్, మస్తానయ్య, సుబ్బా రెడ్డి, రహీం, బొలిగర్ల వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీని వాసులరెడ్డి, నందవరం ప్రతాప్, కొండలరావు, హరిబాబు, బాబుల్ రెడ్డి, బాలచెన్నయ్య, జహీం గర్, అక్రమ్, అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

## సరికొత్త ఆలోచనలతో రైతు ఉత్పత్తిసంఘాలను

# బలోపేతం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల





**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, యంత్రీకరణను సమ్మిళతం చేసుకుంటూ సరికొత్త ఆలోచ నలతో రైతు ఉత్పత్తి సంఘాలను బలోపేతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రైతు ఉత్పత్తి సంఘాల పురోగతిపై 7వ జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరికొత్త ఆలోచనలతో రైతులకు పరస్పర సహకారం, ప్రయోజనం చేకూరేలా రైతు ఉత్పత్తిసంఘాలు (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గన్కైజేషన్స్ – ఎఫ్‌పివోలు) బలోపేతాం కావాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రస్తుతం 108 ఎఫ్‌పివోలు పనిచేస్తున్నాయన్న కలెక్టర్, ఈ సంఖ్యను 150కి పెంచాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. ఈ ఎఫ్‌పివోలు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందించడం, ప్రతి ఎఫ్‌పివోకు జిఎస్‌టి, ఫుడ్ సేఫ్టీ స్టాండర్స్ ఆఫ్ ఇండియా (ఫాసీ) లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. డిసెంబరు 15 నాటికి అన్ని సమకూర్చుకుని పటిష్టం కావాలన్నారు. రైతులను చేయిపట్టుకుని నడిపించి వ్యవసాయాన్ని లాభసాటి గా మార్చడమే రైతు ఉత్పత్తి సంఘాల లక్ష్యం కావాలని కలెక్టర్ పిలుపుని చ్చారు. చాంపియన్ ఫార్మర్, ఎఫ్‌పివోలను అనుసంధానం చేస్తూ అవగాహ న కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి ఎఫ్‌పివో పరిధిలో రైతుల అవసరాల మేరకు వ్యవసాయ యంత్రపరికరాలను కొనుగోలు చేయాలని, ఇందుకు బ్యాంకులు సహకారం అందించాలన్నారు.

### యూట్యూబ్ వీడియోల ద్వారా ఎఫ్ పివోలను చైతన్యపరిచిన కలెక్టర్

అతిచిన్న దేశమైన నెదుర్లాండ్స్ ప్రపంచానికి పండ్లు, కూరగా యాలు, పాలను విజయవంతంగా ఎలా ఎగుమతి చేస్తుంది, టమోటా సాగులో ఎలాంటి టెక్నాలజీని వాడుతున్నారు, ఎన్ని రోజులు నిల్వ చేస్తున్నా రు, ఎలా ఆదాయం పొందుతున్నారో వంటి స్ఫూర్తి కలిగించే సందేశాత్మక వీడియోను అందరికి అర్థమయ్యేలా చూపిస్తూ కలెక్టర్ హిమాన్షు శుక్ల వివరించిన తీరు అందరిని ఆలోచింపచేసింది. ప్రతిఒక్కరూ ఇదేస్ఫూర్తితో తమ రైతు ఉత్పత్తి సంఘాలను బలోపేతం చేసుకోవాలనే ఆలోచనతో ముందడగు వేస్తే ఒక్కొక్క పంటసాగులో ఒక్కొక్కరు నెంబరు వన్‌గా రాణి స్తారని కలెక్టర్ ఉద్బోధించారు. వరితో పాటు కూరగాయలు, పండ్లు, పూల సాగుపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. మార్కెటింగ్ సౌకర్యాలను కూడా మెరుగుపరిచేందుకు, ఉత్తమమైన ప్యాకింగ్ విధానాల ను అవలం బించేందుకు తర్ఫీదు కావాలన్నారు. అనంతరం రైతు ఉత్పత్తి సంఘాలు తయారు చేసిన కొబ్బరి నూనె, తినుబండారాలను పరిశీలించారు. కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, మత్స్య, పశుసంవర్ధక శాఖల జేడీలు శాంతి, రమేష్ నాయక్, నాబార్డు డిడిఎం బాబు, వ్యవసాయా ధికారులు, రైతు ఉత్పత్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## చిన్న బజార్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని వన్ టౌన్ చిన్న బజార్ పోలీస్ స్టేషన్‌ను నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్‌స్టేషన్ పరిధు లు, భౌగోళిక స్థితిగతులు, పరిసరాలను, పోలీస్ స్టేషన్ మ్యాప్స్, చార్ట్‌ల ను, స్టేషన్ పరిధిలో ఉన్న నేర, శాంతి భద్రతల పరిస్థితులను పరిశీలిం చారు. స్టేషన్ పరిధిలో గత మూడేళ్ల కాలంలో క్రైమ్ ఏవిధంగా ఉందో రికార్డులను పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. మహిళలు, బాలి కలు తప్పిపోయిన కేసులలో తక్షణమే స్పందించి ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాలని, ఆలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, చట్టాన్ని సమర్ధవంతంగా అమలు పరచాలని ఆదేశించారు. అదేవిధంగా పాత మిస్సింగ్ యూఐ కేసులను పలు కోణాలలో ఆలోచించి కీలక ఆధారంతో ముందుకెళ్లాలని, ట్రేసింగ్ లో సైబర్ ఐటి కోర్ టీం సిబ్బంది సహకారంతో సీసీటీయన్ ఎస్, ఐసీజేఎస్, ఐటీఎస్ఎస్ఓ, మొదలైన సాంకేతిక ఆధారంగా శోధించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లు, పాత నేరస్తులపై నిఘా పెంచాలని, క్రిమినల్ చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా గ్రేవ్ కేసులను నిర్ణీత గడువులోపు దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్‌షీట్లు ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాల ని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలకు స్పందించి వారికి భరోసా కల్పించాలని సూచించారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ వ్యవస్థను ముమ్మరం చేయాలని తెలియజేశారు. పోలీస్ సిబ్బందికి కేటాయించిన వార్డులలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఆయా ప్రాంతాల్లో శాంతి భద్రతల సమాచారా న్ని సేకరించి, ఎక్కడైనా ఏమైనా సున్నితమైన అంశాలు ఉంటే సదరు పోలీస్ స్టేషన్ అధికారి దృష్టికి తీసుకువచ్చి వాటిని వేగంగా పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ వివరించా రు. చివరిగా పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క యోగక్షేమ అడిగి తెలుసుకు ని, వారి సమస్యలపై ఆరా తీశారు. డీపీఓలో ఏమైనా ఫైల్స్ పెండింగ్ ఉన్నాయా.. ఉంటే వెంటనే క్లియర్ చేయాలని ఆదేశిస్తూ.. పోలీస్ సిబ్బం ది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి శుక్రవారం ఉంటుందని అందరు వినియోగించుకోవాలని ఎస్పీ వారికి తెలియజేశారు.

## 2.0 సంస్కరణలతో ప్రజల జీవన ప్రమాణాలు

# మెరుగవుతాయి



*(మొదటి పేజీ తరువాయి)*

సంపూర్ణ సహకారం అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. జీఎస్టీ తగ్గిం పుతో ధరలు తగ్గి వ్యాపారస్థులతో పాటు వినియోగదారులు కూడా సంతోషంగా ఉన్నారన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలలో జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను అధికారులు ప్రజలకు వివరించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో గత 22వ తేదీ నుంచి గ్రామ గ్రామాన అటు వ్యాపారస్థులకు, ఇటు ప్రజలకు అవగాహన కార్యక్రమా లను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమం లో జిల్లా రవాణా శాఖ అధికారి కార్తీక్, బుచ్చి మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు బ్యాంక్ ఛైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, బుచ్చి అగ్రిక ల్చర్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ ఏటూరి శివరామకృష్ణా రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ రామానా యుడు, వైస్ ఛైర్మెన్ పఠాన్ నస్రీన్ ఖాన్, జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, మాధవరావు, బీజేపీ నాయకులు కాసా శ్రీనివాసులు, బుచ్చి పట్టణ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ ర్యాలీ




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై అవగాహన కార్యక్రమం కావలి రవాణా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటిగా ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుండి కార్లు ఆటోలు ట్రాక్టర్లతో సెల్ఫీ పాయింట్ వద్ద వరకు ర్యాలీని నిర్వహించి సూపర్ జీఎస్టీ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సెల్ఫీ పాయింట్లు దగ్గర ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా కావలి సెల్ టాక్స్ జాయింట్ కమిషనర్ వరప్రసాదరావు పాల్గొని అతిథులను ఆహ్వానించారు. అనంతరం కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలకు ఏ విధంగా మేలు కలుగుతుందో జీఎస్టీ తగ్గించిన తర్వాత మధ్యతరగ కుటుం బాలకి ప్రయోజనకరమైన తెలిపారు. అలాగే కావలి ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోడీ గురువారం కర్నూల్లో నిర్వహిస్తున్న జీఎస్టీ పై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఎస్టీ గురించి క్షుణ్ణంగా వివరించారు. ఆర్టీవో, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ మోటార్, వెహికల్ ఇన్స్పెక్టర్, తెలుగుదేశం పార్టీ నాయకులు జ్యోతి బాబురావు, బీజేపీ నాయకులు ఇంత రంగారెడ్డి, మోటార్ రవాణా శాఖ సిబ్బంది మరియు సేల్ టాక్స్ సిబ్బంది వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం నిర్వహించారు. కావలి పట్టణంలో పోలీస్ వ్యవస్థ లేనప్పటికీ కూడా ట్రాఫిక్ కంట్రోల్ చేస్తూ రవాణా శాఖ సిబ్బంది ఎంతో ఓర్పుతో సహనంతో ఈ కార్యక్రమాన్ని వర్షం అయిన ప్పటికీ కూడా జయప్రదంగా జరిగినందుకు ప్రజలకు అలాగే వాహన యజమానులకు, ఏజెంట్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జోరు వానలో కొనసాగుతున్న ఉపాధ్యాయుల ఆందోళన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జూన్ 2025న బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం గురువారం జోరు వానలో సైతం నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ఆందోళన కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా ఒకే పాఠశాలలో పనిచేసే కంపల్సరీ బదిలీ జరిగిన వారిని ఇప్పుడు కూడా రిలీవ్ చేయకపోవడం వల్ల పలువురు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడు తున్నారన్నారు. ఇంట్లో పెద్దవారి ఆరోగ్య పరిస్థి తుల నేపథ్యంతో పాటు పిల్లల చదువులు వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్ర మంలో మహిళ ఉపాధ్యాయులు భారతి, సుష్మ, బ్యూలా, సుభాషిని, సుమ శోభారాణి, ఉపాధ్యా యులు హజరత్ సీనియర్ ఉపాధ్యాయులు దేవప్రసాద్, వెంకట్రావు మహిళలు పాల్గొన్నారు.

## యాక్సిస్ బ్యాంక్ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోండి

▶ కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం యాక్సిస్ బ్యాంక్‌తో చేసుకున్న ఒప్పందం ప్రకారం నగరపాలక సంస్థ ఉద్యోగులు తమ జీతాల బ్యాంకు ఖాతాలను యాక్సిస్ బ్యాంక్‌కు మార్చుకుని బ్యాంకు అందిస్తున్న ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో విలేకరుల సమావేశాన్ని గురువారం నిర్వహించి మాట్లాడారు. కమిషనర్ తెలియజేసిన వివరాల ప్రకారం యాక్సిస్ బ్యాంక్ సువిధా ఖాతాల ద్వారా లభించే ముఖ్య ప్రయోజనాలు తెలిపారు. ఇతర బ్యాంకుల్లో లేని విధంగా అనేక రకాల సదుపాయాలను యాక్సిస్ బ్యాంక్ అందిస్తుందని పేర్కొంటూ, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు (శానిటరీ వర్కర్స్, నాన్-పీహెచ్ వర్కర్స్, వర్క్ ఇన్‌స్పెక్టర్స్ తదితరులు) రెగ్యులర్ ఉద్యోగులు అందరూ త్వరగా తమ జీతాల ఖాతాలను యాక్సిస్ బ్యాంక్‌లోకి మార్చుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి తెలిపారు.

### ఎరువుల విక్రయాలపై వ్యవసాయ శాఖ ఆంక్షలు

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

● కార్డు ఉంటేనే అమ్మకాలు జరపాలి



**కావలి, మేజర్‌న్యూస్ :** రైతులకు ఎరువుల విక్రయాల్లో నిబంధనలు పాటించని డీలర్లపై కఠిన చర్యలు తప్పవని కావలి ఏడీఏ నాగరాజు హెచ్చరించారు. కావలి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీఏ నాగరాజు, వ్యవసాయాధికారి (ఏవో) లలిత ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి రైతుకు, రైతులకు అగ్రికల్చర్ విలేజ్ అసిస్టెంట్లు ద్వారా కార్డులను ప్రవేశపెడతామన్నారు. వ్యవసాయ శాఖ ప్రవేశపెట్టిన ప్రత్యేక కార్డులు ఉన్న రైతులకు మాత్రమే ఎరువుల అమ్మకాలు జరపాలని డీలర్లకు సూచించారు. ప్రతి ఒక్క డీలర్ తప్పనిసరిగా ఈ కార్డులను అనుసరించాలన్నారు. కార్డులు లేనియెడల ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మకాలు జరపకూడదని స్పష్టం చేశారు. ఒక ఎకరాకు మూడు బస్తాల చొప్పున మాత్రమే యూరియా ఉపయోగించాలన్నారు. ఈ నిబంధనలు అతిక్రమించినట్లు తేలితే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## చెకుముఖి, సైన్స్ సంబరాల పోస్టర్లు విడుదల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జనవిజ్ఞాన వేదిక ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఎల్ ఆర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముఖి, సైన్స్ సంబరాల వాల్ పోస్టర్లను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కావాటి సురేష్ ఆవిష్కరించారు. ఈ సంవత్సరం చెకుముకి సైన్స్ సంబరాలు పాఠశాల స్థాయి అక్టోబర్ 18వ తేదీన, మండల స్థాయి నవంబర్ 1వ తేదీన, జిల్లాస్థాయి నవంబర్ 23వ తేదీన, రాష్ట్రస్థాయి డిసెంబర్ 12, 13, 14వ తేదీలలో నిర్వహిస్తారని జనవిజ్ఞాన వేదిక నాయకులు తెలియజేశారు. .సంబరాల్లో గత సంవత్సరం సుమారు 5లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేశారు. పై గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఒంటేరు మల్లికార్జున, సీనియర్ నాయకులు ఎస్‌కే సంధాని, బడుగు శ్రీనివాసులు, సాదిక్, నజీర్, పాఠశాల సైన్సు ఉపాధ్యాయినిలు కవిత, కరుణ, జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీఎస్‌యూలో వరల్డ్ ఫుడ్ డే వేడుకలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఫుడ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ ఫుడ్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విభాగాధిపతి డా. ఎస్‌బి సాయినాథ్ మాట్లాడుతూ.. ఆహార భద్రత, పోషకాహార ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రపంచవ్యాప్తంగా ఆకలి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలి అని పిలుపునిచ్చారు. అలాగే ఆయన మాట్లాడుతూ.. ఆహార వృథాను తగ్గించడం, సుస్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరించడం, ప్రజల్లో పోషకాహార విలువలపై చైతన్యం పెంపొందించడం ద్వారా సమాజంలో ఆరోగ్యకరమైన మార్పు తీసుకురావచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ టెక్నాలజీ విభాగ అధ్యాపకులు డా. జె.నాగరాజు, డా. శారద ఎబేటి, డా. ఆర్.పావని పాల్గొన్నారు. విద్యార్థులు స్వయంగా ఆహార ప్రదర్శన స్టాళ్లు ఏర్పాటు చేసి, వివిధ రకాల పోషకాహార ఉత్పత్తులను ప్రదర్శించారు.

## వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద.. జీఎస్టీ ఉత్సవ్



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** రవాణా శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమం వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రజలకు జీఎస్టీ తగ్గింపుతో లభించే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తూ స్టాళ్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. జీఎస్టీ తగ్గింపుతో వాహనాల ధరల్లో రూ.10వేలు నుంచి రూ.1.20 లక్షల వరకు తగ్గుదల వచ్చింది. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే నిత్యావసర వస్తువుల ధరలు కూడా తగ్గాయని, గ్రామ స్థాయిలో ప్రజలకు జీఎస్టీపై అవగాహన కల్పించే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. జీఎస్టీ తగ్గింపు అమలు పట్ల దుకాణాలు, వ్యాపార సంస్థలపై పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ నాయుడు, సురేష్ నాయుడు, నాగార్జున రెడ్డి మునిస్వామి సహా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ పట్టాలు కోసం సీపీఎం నిరసన ర్యాలీ

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ శాఖల ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ పట్టాలు సాధన కోసం ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం ఉదయం జోరు వాన ను సైతం లెక్కచేయకుండా ప్రజలు అర్జీలు తీసుకొని ఆర్డీవో కార్యాలయానికి తరలివచ్చారు. వానలోనే ఆర్డీఓ ఆఫీస్ కార్యాలయం బయట నుండి ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన ధర్నా కార్యక్రమాన్ని సిపిఎం నాయకులు, ప్రజలు నిర్వహించారు. రిజిస్ట్రేషన్ సౌకర్యం కలిగిన పట్టాలు వెంటనే మంజూరు చేయాలని, చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవో అనూషతో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు ఫోన్లో సమస్య తీవ్రతను వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆర్డీఓ ధర్నా వద్దకు నెల్లూరు అర్బన్ డిప్యూటీ తహసిల్దార్ వెంకటలక్ష్మిని పంపి అర్జీని అర్జీలను స్వీకరించాలని ఆదేశించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను త్వరలోనే విచారణ జరిపి పట్టాల మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ అనూష నాయకులకు తెలిపారు. అనంతరం ప్రజల తెచ్చిన అర్జీలను డిప్యూటీ తహసిల్దార్ వెంకటలక్ష్మి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు ఆవుల పెంచలయ్య, ఎన్టీఆర్ నగర్ శాఖ కార్యదర్శి గోతం మురళి మాట్లాడుతూ.. నెల్లూరు సిటీ నియోజకవర్గం 11వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్,రాయపు పాలెం, పల్లిపాలెం, కొండారెడ్డి దిబ్బ తదితర ప్రాంతాలలో గత 50 సంవత్సరాలపై నుండి ప్రజలు నివాసం ఉంటున్నారని తెలిపారు.ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్ని రకాల ఇంటి పన్నులు, కొళాయి పన్నులు,టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ అనుమతుల ఫీజులు తదితర పనులను క్రమం తప్పకుండా ఈ ప్రాంత ప్రజలు చెల్లిస్తున్నారని అన్నారు.నెల్లూరు మినీ బైపాస్ రోడ్డు ఏర్పాటులో భాగంగా గత 35 సంవత్సరాల క్రితం అక్కడ ఉన్న నివాసాలను తొలగించి ఎన్టీఆర్ నగర్‌గా ఆనాటి ప్రభుత్వం పునరావాసం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అప్పటినుండి నేటి వరకు రిజిస్ట్రేషన్ పట్టాలు మంజూరు చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పట్టాల మంజూరు కోసం పలు దఫాలు అధికారులు పాలకులను కోరినప్పటికీ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే రిజిస్ట్రేషన్ పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనేక ప్రాంతాలలో పొజిషన్




సర్టిఫికెట్లు బీఫారం పట్టాలు లాంటివి ఇస్తున్నారని వీటివల్ల ఒరిగే ప్రయోజనం చాలా తక్కువగా ఉంటుం దని అన్నారు. ఉన్న కొద్ది ఆస్తి వారసులకు బదలాయిం చాలన్న కుటుంబంలో ఆర్థిక అవసరం ఏర్పడినప్పుడు బ్యాంకులకు వెళ్లి రుణం తెచ్చుకోవాలన్నా రిజిస్ట్రేషన్ సౌకర్యం కలిగిన పట్టాలు అవసరం ఏర్పడుతున్నదని అన్నారు.అందుచేత రిజిస్ట్రేషన్ సౌకర్యం కలిగిన పట్టాలు మంజూరుకు ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టాల మంజూరు చేసేంతవరకు సిపిఎం పార్టీ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ.నాగేశ్వరరావు, ఖాయంబు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నామినల్ రోల్స్ నిబంధనలపై ప్రత్యేక సమావేశం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** త్వరలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన నామినల్ రోల్స్ నిబంధనలపై కావున డిప్యూటీ డీఈవో హరి ప్రసాద్ గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు నామినల్ రోల్స్ నిబంధనలో మార్పులు వచ్చాయని వాటికి అనుగుణంగా నామినల్ రూల్స్ తయారు చేయాలని తెలిపారు గతంలో మాదిరిగా కాకుండా ప్రస్తుతం యుడైస్ ప్రకారం నామినల్ రోల్స్ తయారు చేయాలన్నారు. ప్రతి విద్యార్థి యొక్క పూర్తి సమాచారం సంక్షిప్తంగా పరిశీలించి ఆధార్లో లోపాలు గాని లేకుండా చూడాలన్నారు. ఆధార్లో లోపాలను నియంత్రించేందుకు డైస్ ఉపయోగపడుతుందన్నారు. ప్రతి విద్యార్థికి అప్పర్ ఐడి నమోదయి ఉండాలని ఖచ్చితమైన సమాచారాన్ని పొందుపరిచి ఉండే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు. అపార్ను పరిశీలించి ఎలాంటి లోపాలు లేకుండా పరిశీలించిన తర్వాతే



నామినల్ రోల్స్ రాయాలన్నారు. అంతేకాకుండా పాఠశాలల్లో డ్రా పౌట్స్ లేకుండా చూడాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యంగా ఈ పరిస్థితి లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కూడా విద్యార్థుల ఫీజుల విషయంలో కఠినంగా వ్యవహరించకుండా సర్దుబాటు ధోరణితో ఉండి విద్యార్థుల యొక్క భవిష్యత్తును కాపాడాల్సిన అవసరం ఉందన్నారు ముఖ్యంగా ఎఫ్ఏ 1, ఎఫ్ఏ2 మూల్యాంకనం ముగించి మార్కులు నమోదు చేయాలన్నారు. అంతేకాకుండా పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అందరితో సమానంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్య బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి సిహెచ్ రహంతుల్లా కనకారావు పి.రమేష్ వెంకటేశ్వర్లు ప్రైవేటు పాఠశాల యాజమాన్యం కె.వి రత్నం మద్దూరు గోపాల్‌రెడ్డి పోలు అంకిరెడ్డి ఎస్ ఐజాక్ జి.శ్రీనివాసులు ఎన్.మహేష్ ఎంఆర్‌సి సిబ్బంది మౌనిక శ్రీహరి తదితరులు ఉన్నారు.

## కార్డియోపల్మోనరీ రిససిటేషన్‌పై అవగాహన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఆపత్కాల పరిస్థితులలో మానవ హృదయ స్పందనను పునరుద్ధరింపజేసేందుకు వైద్యశాస్త్రంలో నిర్దేశించిన సీపీఆర్‌పై నిర్వహిస్తున్న అవగాహన వారోత్సవాల్లో భాగంగా గురువారం నెల్లూరు నగరపాలక సంస్థ, కమాండ్ కంట్రోల్ సెంటర్ మీటింగ్ హాల్ నందు ప్రత్యేక సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆపదలో ఉన్న వారికి, తాత్కాలికంగా హృదయ స్పందన ఆగిపోయినప్పుడు తిరిగి పని చేయించేందుకు నిర్వహించే సీపీఆర్‌పై అవగాహన పెంపొందించు కోవాలని రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ సుందర రాజు తెలియచేశారు. సీపీఆర్ చేసే విధానాన్ని ప్రత్యక్షంగా నమూనా పద్ధతిలో ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేష్ చేసి చూపించారు. అత్యవసర సమయంలో కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు సీపీఆర్‌ను చేయాలని చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమంలో నగరపాలక సంస్థ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ జిజియా, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రి, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పని చేస్తున్న డాక్టర్లు, హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## 18న ఆత్మకూరులో మంత్రి పర్యటన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 18వ తేదీన ఆత్మకూరు మునిసిపాలిటీలో రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటిస్తారని, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆయన కార్యాలయం ప్రతినిధులు తెలిపారు. ఉదయం 10 గంటలకు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన రెసిడెన్షియల్ స్కూల్ వెనుక గల డంప్‌యార్డు పరిశీలన చేస్తారన్నారు. ఉదయం 10.30 గంటలకు కేంద్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలకు అందించిన జీఎస్టి వెసలుబాటు కానుక అందించిన మన ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతగా నెల్లూరు పాలెం సెంటర్ నుండి మున్సిపల్ బస్టాండ్ సెంటర్ వరకు వివిధ వర్గాల ప్రజలు నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గొంటారన్నారు. ఉదయం 11.30 గంటలకు మున్సిపల్ బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించే సభలో 111మంది లబ్ధిదారుల కుటుంబాలకు 85.50లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ, 125 మంది మున్సిపల్ వర్కర్లకు 6 లక్షలు వెచ్చించి అందిస్తున్న 2 జతల వస్త్రాలు తదితర సామాగ్రి గల కిట్లు పంపిణీలో మంత్రి ఆనం పాల్గొంటారని వారు తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు సూర్య ఘర్ పథకం ద్వారా మంజూరు చేసిన సోలార్ యూనిట్ల ప్రత్యక్ష పరిశీలన, పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నేతలతోపాటు ప్రజాప్రతినిధులు, ఏఎంసి, పిఏసిఎస్, సాగునీటి సంఘాల ప్రతినిధులు, స్తానిక నాయకులు, మహిళా గ్రూపులు, వ్యాపార, వాణిజ్య వర్గాలు సంబంధిత అధికారులు అందరూ పాల్గొని విజయవంతం కావించవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

## సులభరీతిలో విద్యాబోధన చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభరీతిలో విద్యాబోధన చేయాలని ఎంఈవో-1 టీ.వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం పట్టణంలోని మెయిన్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో గ్రంథాలయాలను విద్యార్థులు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే బీసీ కాలనీ తెలుగు ఆదర్శ పాఠశాలను ఎంఈవో-2 శ్రీనివాసులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రజియాబేగం, నవ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

**ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి : సీడీపీఓ సునీలత**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం ఆవశ్యకత, ప్రయోజనాలు గురించి అవగాహన పెంపొందించుకోవాలని, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఆత్మకూరు ఐసీడీఎస్ సీడీపీఓ పి. సునీలత కోరారు. గురువారం పోషణ్ మాసోత్సవాల ముగింపు సభను ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాలెం ఎస్టీ కాలనీ అంగన్వాడీ సెంటర్‌లో ప్రత్యేకంగా నిర్వహించారు. సునీలత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పుట్టే బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉండాలన్న లక్ష్యం గా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పలురకాల పోషక విలువల ఆహారం, పాలు, కోడిగ్రుడ్లు తదితరాలను సరఫరా చేస్తున్నామన్నారు. వాటితో పాటు తమకు అందుబాటులో లభించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆమె సూచించారు. గత నెలరోజులుగా ఐసీడీఎస్ జిల్లా పిడి హేనాసుజన్ ఆదేశాలమేరకు ఆత్మకూరు ప్రాజెక్ట్ పరిధిలోని ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, ఏఎస్ పేట, సంగం, చేజర్ల మండలాల్లో తన పర్యవేక్షణలో సూపర్వయిజర్ల ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు గ్రామగ్రామాన, వాడవాడలా అవగాహనా సదస్సులు, ర్యాలీలు, పౌష్టికాహార ప్రదర్శనలు నిర్వహించామన్నారు. ఈ సదస్సుల ద్వారా అందరూ అవగాహన పెంపొందించుకోవాలని, ఆరోగ్యావంతంగా ఉండాలని సునీలత కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడిఎస్ సూపర్వయిజర్లు జి.కస్తూరి, పద్మ, రమాదేవి, డి.శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్త ఏ.మస్తానమ్మ, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ పరిధిలో సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా నెల్లూరు అర్బన్, రూరల్ ప్రాజెక్టు పరిధిలోని గురువారం నాడు వెంగళరావు నగర్ సెక్టార్ పరిధిలోని సుజాతమ్మ కాలనీ అంగన్వాడి కేంద్రాల్లో 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాలు ఐసిడిఎస్ సిడిపిఓ టి.అరుణ, అంగన్వాడి సూపర్వైజర్ ఏ.రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఐసిడిఎస్ సిడిపిఓ టి అరుణ మాట్లాడుతూ.. గర్భవతులు బాలింతలు చిన్న పిల్లలకు తీసుకోవలసిన సమతుల్య ఆహారం, నూనె, సాల్ట్, చక్కెర వినియోగం తగ్గించాలని, తల్లిపాలు పిల్లల్లో స్థూలకాయ, బాల్య దశ, సంరక్షణ, విద్య, స్థానికుల మద్దతుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చివరి రోజు 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమం భాగంగా గర్భవతులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నిర్మల అరుణ సుజాత, అంగన్వాడి హెల్పర్లు, తల్లులు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ గ్రూప్ పై అవగాహన




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు బ్లడ్ గ్రూపు పరీక్ష నిర్వహించి ఎవరిది ఏ బ్లడ్ గ్రూపు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్యా మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఐడి కార్డులు మంజూరు చేస్తున్నందున ఐడి కార్డులో బ్రెడ్ గ్రూప్ పొందుపరచుట కొరకు ఫ్రీ బ్లడ్ గ్రూపింగ్ అండ్ అవేర్నెస్ ప్రోగ్రాం కొరకు కావలి రెడ్ క్రాస్ సొసైటీని సంప్రదించడం జరిగిందన్నారు. అందుకు వారు గురువారం పాఠశాల నందు 735 మంది పిల్లలకు బ్లడ్ శాంపిల్ తీసి బ్లడ్ గ్రూపు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు డి పద్మావతి, జెవి శేషమ్మ, అనిల్, వివేకానంద కళాశాల ప్రిన్సిపల్ మద్దూరీ గోపాల్ రెడ్డి, నేతాజీ కళాశాల ప్రిన్సిపల్ కె.వి రత్నం, గుండె మడకల పాఠశాల అధ్యాపకులు శివకోట రెడ్డి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడికి సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఎంఈవో కార్యాలయంలో సీఆర్‌ఎంటీగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా ఎంపికైన ఏ. వెంకటేశ్వర్లను గురువారం సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు వక్తలు వెంకటేశ్వర్లు విద్యాభివృద్ధికి చేసిన సేవలన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు మస్తాన్ వలి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, సీఆర్‌ఎంటీలు, కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల సాయం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం పోర్టు రోడ్డులో జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తాటిపర్తిపాళెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గుమ్మా వెంకట రమణయ్య కుటుంబానికి పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ స్కీము ద్వారా రూ.5 లక్షల సాయం అందించారు. బాధిత కుటుంబం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ ఏఈ బాధ్యతల స్వీకరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల ఇన్‌చార్జ్ విద్యుత్ ఏఈగా చెంగయ్య గురువారం బాధ్యతల స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న ఖుద్దూస్ భాషా తన రెగ్యులర్ స్థానమైన వరికుంటపాడుకు వెళ్లారు. వరికుంటపాడులో సబ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న చెంగయ్యను ఉదయగిరి మండల ఇన్‌చార్జ్ ఏఈగా ఉన్నతాధికారులు నియమించడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## టాలెంట్ టెస్ట్ నిర్వహించడంపై ఫిర్యాదు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలోని శ్రీ సుబ్రహ్మణ్య నవోదయ కోచింగ్ సెంటర్ నందు జిల్లాస్థాయిమెగా టాలెంట్ టెస్ట్‌ను ఆదివారం నిర్వహించేందుకు ప్రకటన ఇచ్చారని దానిపై ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం నేతలు గురువారం ఎంఈఓలు పి.రమేష్ మధుసూదన్ రెడ్డిలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వింజమూరులోని సుబ్రహ్మణ్య నవోదయ కోచింగ్ సెంటర్ పేరుతో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం విద్యాహక్కు చట్టానికి విరుద్ధమని తెలిపారు. ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ ను ఆదివారం నిర్వహించడం జరుగుతుందని దానిని ఆపివేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యం సభ్యులు కె.వి రత్నం మద్దూరు గోపాల్ రెడ్డి, పోలు అంకిరెడ్డి, ఎస్.ఐజాక్ గుండా శ్రీనివాసులు, ఎన్.మహేష్ తదితరులు ఉన్నారు.

# ఎస్టీ కాలనీలో అంధకారం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం నువ్వూరుపాడు గ్రామ పంచాయతీలో చేరిన అశ్వినిపురం ఎస్టీ కాలనీలో గత 2నెలల నుండి అందాకారంగా మారి ఉన్నదని గ్రామస్తులు తెలిపారు. బజార్లలో కరెంటు స్తంభాలు కొత్తవి అమర్చి బజార్ లైట్లు తీసేసి మరల దాని సంగతి ఎవరు పట్టించుకోవడం లేదని, సర్పంచికి తెలియపరిచి ఉన్నాము.. కానీ ఇంతవరకు బజార్ లైట్లు వేయలేదని, గిరిజనులు ఆత్మకూరు చెరువు కట్ట కింద పొలాల్లో నివసించుచున్నారన్నారు. ఇటీవల భారీ వర్షాలకు ఇళ్లల్లోకి పాములు తేళ్లు మండ్ర గబ్బలువచ్చి నానా ఇబ్బందులు పడుతున్నారు. బజార్లలోకి రావాలన్నా భయంగా ఉన్నదని అధికారులు చొరవ తీసుకొని వీధి బల్బులు వేయించవలసినదిగా ఎస్టీ కాలనీ ప్రజలు కోరారు.

## దాతల సహకారంతో సిమెంట్ బెంచీల ఏర్పాటు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం పొన్నెబోయిన చెంచురామయ్య జలాశయం ఆవరణలో వెలసి ఉన్న శ్రీసిద్ధేశ్వర, దత్తాత్రేయ, శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాల ఆవరణలో దాతలు అందజేసిన సిమెంట్ బెంచీలను నిర్వాహకులు గురువారం ఏర్పాటు చేశారు. ఆలయాలకు వచ్చే భక్తులు సేదతీరేంద ఏకు ఇబ్బదికరంగా ఉండడంతో దాతల దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించి సిమెంట్ బల్లలు వితరణ చేయడంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉంటుంది

● అసంపూర్తిగా వదిలేసిన గౌడౌన్ నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక పూర్తి చేసాం ● గోదాములలో ధాన్యాన్ని నిల్వ చేయడం ద్వారా మంచి ధర వచ్చినప్పుడు అమ్ముకునే అవకాశం ఉంటుంది. ● రైతులు బ్యాంకుల నుండి తక్కువ వడ్డీకి రుణాలు పొందవచ్చు ● ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గుండాలమ్మ పాళెం వ్యవసాయ సొసైటీ 11 కోట్ల 50 లక్షల రూపాయల టర్నోవర్‌తో లాభాల బాటలో ఉందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలం గుండాలమ్మ పాళెం గ్రామంలో 40లక్షల వ్యయంతో నిర్మించిన వ్యవసాయ సొసైటీ ఎంపీఎఫ్‌సీ గౌడౌన్‌ను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. నాబార్డ్ నుంచి 40లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని నిర్మాణం చేపట్టి సగంలో వదిలేసిన గుండాలమ్మ పాళెం సొసైటీ గౌడౌన్ను కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చాక పూర్తి నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోనికి తెచ్చామన్నారు. ఏ పంటైనా కోతలయ్యాక మార్కెట్‌లో ధరలు తక్కువగా




ఉంటాయని గోదాములలో ధాన్యాన్ని నిల్వ చేయడం ద్వారా, రైతులు మంచి ధర వచ్చినప్పుడు అమ్ముకునే అవకాశం ఉంటుందన్నారు. ఎంపీఎఫ్‌సీ గోదాములో రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులనే కాకుండా, ఎరువులు, విత్తనాలతోపాటు వ్యవసాయ పనిముట్లను కూడా నిల్వ చేసుకోవచ్చన్నారు. ఈ గోదాములు శాస్త్రీయ పద్ధతులలో నిర్మించడంతో నిల్వ చేసే వ్యవసాయ ఉత్పత్తులకు తేమ, పురుగులు, ఎలుకల నుండి పంటకు నష్టం జరగకుండా నివారించవచ్చన్నారు. రైతులు తమ పంటను గోదాములో నిల్వ చేయడం ద్వారా బ్యాంకులుతక్కువ వడ్డీకి రుణాలు పొందవచ్చున్నారు. గుండాలమ్మ పాళెం వ్యవసాయ సొసైటీ పరిధిలో 1 వెయ్యి 32 మంది సభ్యులున్నారని గత ఆర్థిక సంవత్సరంలో 8 కోట్ల 95లక్షల రూపాయలు స్వల్ప కాలిక, 22లక్షల దీర్ఘ కాలిక రుణాలిచ్చి రైతులకు ఆర్థికంగా అండగా నిలిచిందన్నారు. రైతులకు 2 కోట్ల 50లక్షల క్రాప్ లోన్స్ యిచ్చి 6 లక్షల ఆదాయంలో వున్న గుండాలమ్మ పాళెం వ్యవసాయ సొసైటీ భవిషత్తులో యింకా మెరుగైన పనితీరు కనబర్చి రైతులకు బాసటగా నిలవాలని కొత్తగా ఎన్నికైన సొసైటీ కార్యవర్గానికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మెన్ బద్వేలు వినీల్ రెడ్డి, సొసైటీ కార్యవర్గ సభ్యులు పల్లంరెడ్డి సాయి మోహన్ రెడ్డి, పంది శ్రీనివాసులు, ఎంపీటీసీ గరికపాటి రాజా, కొడవలూరు టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు అమరేంద్ర రెడ్డి, మందపాటి రమణారెడ్డి, కరకట్ట మల్లికార్జునలతో పాటు టిడిపి యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, మండల టిడిపి నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లూరులో భారీ వర్షం జలమయమైన పలు రోడ్లు

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో గురువారం కుండపోత వర్షం కురిసింది. దీంతో పలురోడ్లు జలమయంగా మారాయి. ఈ వర్షం వల్ల రోడ్లపై నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. నగరంలోని టీబీ హాస్పిటల్ వద్ద, డీకే డబ్ల్యూ కాలేజ్, పొట్టే పాలెం రోడ్డుతోపాటు పలురోడ్లలో నీరు నిలిచిపోయి పాదాచారులు ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు పోయేందుకు వీలు లేకుండా పోయింది. డ్రైనేజీ వ్యవస్థ కొన్నిచోట్ల సక్రమంగా లేకపోవడంతో, మరికొన్నిచోట్ల ఆక్రమణలు తో కాలువలు ఊడిపోవడంతో వర్షపు నీరు, మురుగునీరు చేరి రోడ్లు దుర్భరంగా మారాయి. కొన్ని వీధుల్లో మురుగునీరు తో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. అధికారులు ముందు చూపు లేకపోవడంతో నగరంలో కొద్దిపాటి వర్షం వచ్చిన వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోయి ప్రతిసారి ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. వర్షం వచ్చిందనే ఆనందం కంటే నగరంలో వర్షపు నీరు పారుదలకు వీలు లేని విధంగా రోడ్లపై నిలిచిపోయి వాటికితోడు మురుగునీరు తోడై ప్రజలు పడే అవస్థలు వర్ణాతీతంగా ఉన్నాయి. చాలాచోట్ల ప్రధాన రహదారుల సైతం లక్షల రూపాయలతో కాలువలు ఏర్పాటు చేసిన వాటిలో పోవాల్సిన వర్షపు నీరు, మురుగునీరు పోయేందుకు వీలు లేకుండా కొందరు వాటిపై అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో వర్షాల సమయంలో ప్రజలు ఇబ్బందులు నేటికీ పడుతూనే ఉన్నారు. ఇకనైనా అధికారులు వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా వర్షపు నీరు మురికి నీరు సాఫీగా పోయే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## టపాసులు దుకాణాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో దీపావళి పండుగను పురస్కరించుకొని టపాసుల దుకాణాల ఏర్పాటుకు పోలీస్,రెవెన్యూ, కార్పొరేషన్ అనుమతులు తప్పనిసరి అని, అనుమతులు లేకుండా ఏర్పాటు చేసే దుకాణాలను తొలగించి వేస్తామని కమిషనర్ వైఓ నందన్ గురువారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. దుకాణాలను ఏర్పాటు చేసేందుకు ముందస్తుగా సంబంధించిన కార్యాలయ అనుమతులు పొందిన తర్వాతనే విక్రయాలు జరపాలని కమిషనర్ స్పష్టం చేశారు. కార్పొరేషన్ నిర్దేశించిన ప్రాంతాలలో మాత్రమే దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని, అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ అనుమతుల మేరకు మాత్రమే టపాసుల దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన ప్రమాణాలను పాటించకుండా దుకాణాలను ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి వాటిని పోలీస్ వారి సహకారంతో తొలగించి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు.

## మూలస్థానేశ్వరుని ఆలయంలో పవిత్రోత్సవాలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం నందు అక్టోబరు 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ పవిత్రోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం విశేష నంది పూజ, ద్వితీయ కాలయాగశాల పూజ, వ్రాత సమర్పణం, ప్రథమకాల పవిత్ర సమర్పణం, విశేష హోమ ద్రవ్యంతో హోమం, పూర్ణాహుతి దీపారాధన, తదనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ఉభయకర్తలుగా ఓ.గోపాల కృష్ణ అంజనీ, అనిరుద్, మద్దిన విశ్వనాథం, బృంద భావనలక్ష్మి నెల్లూరు వారు వ్యవహరించారని సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.







# అధికారులు అందుబాటులో ఉండాలి : కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా ఇంజనీరింగ్ విభాగంతో గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ప్రతి సచివాలయ అమెనిటీస్ కార్యదర్శి వారి సచివాలయ పరిధిలో ప్రతిరోజు నీటి నాణ్యత గమనించాలని, అదేవిధంగా కొళాయిలకు సంబంధించి లీకేజెస్ గుర్తించి వాటిని నిరోధించాలని ఆదేశించారు. వర్షాకాల నేపథ్యంలో ఇంకా డీసిల్టేషన్ పూర్తిగాని మేజర్ కాలువలలో సిల్ట్ తొలగించాలని, వర్షపు నీరు పారుదలకు ఉన్న అడ్డంకులు గుర్తించి నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవలసినదిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గత రెండు రోజులుగా నగరంలో కురుస్తున్న వర్షాల సందర్భంగా అధికారులు సిబ్బంది 24లి 7 అందుబాటులో ఉండాలని, అలాగే వర్షాల నేపద్యంలో అధికారులను సిబ్బందికి మూడు షిఫ్ట్‌గా డ్యూటీలు వేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. తాగునీటి కొళాయి చార్జీల డిమాండ్ 53.75 కోట్లకు గాను ఇప్పటివరకు 5.50 కోట్లు మాత్రమే వసూళ్లు చేశారని, ఇంకా 48.25 కోట్లు బకాయిలు ఉన్నాయని తెలిపారు. కావున రావలసిన ఆదాయం కంటే ఖర్చు ఎక్కువ అవుతుందని ఈ ఆర్థిక సంవత్సరంలో 300 కోట్లు లక్ష్యంగా అందరూ పనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అందుకుగాను ప్రతి కార్యదర్శి నిర్దేశించిన రోజు వారి లక్ష్యాలను కచ్చితంగా అందుకోవాలని, అలా అందుకోని సిబ్బందిపై చర్యలు తీసుకొనుటకు వెనుకాడమని స్పష్టం చేశారు. ఇప్పటికే సగం ఆర్థిక సంవత్సరం అయిపోయిందని, ఇంకా కేవలం ఐదు నెలలు మాత్రమే ఉన్నాయని ఈ సందర్భంగా కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఈఈలు శేషగిరిరావు, రహంతు జానీ, అనిల్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్టికల్చర్ నరసింహారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకత అవసరం : న్యాయమూర్తి వాణి



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థి చదువుతో పాటు సృజనాత్మక రచనలు కళలు నేర్చుకోవడం ద్వారా మంచి పౌరులుగా సమాజంలో రాణిస్తారని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి పేర్కొన్నారు. గురువారం వెంకటాచలం మండలం గొలగమూడిలోని మహాత్మ జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల (మత్స్యకారుల) బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల (ఎంజేపి ఈపిబిసి)నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు బాలికలతో చిత్రలేఖన పోటీలు, లఘు నాటికలను ప్రదర్శించగా న్యాయమూర్తి వాణి వీక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది యన్ నాగ అపర్ణ వైస్ ప్రిన్సిపల్, బి.సుజాత డిప్యూటీ వార్డెన్, పేరా లీగల్ వాలంటీర్స్ ఇంగిలేల మదన్ మిశ్రా, పెంచల నరసయ్య, సిహెచ్ శ్రీనివాసులు, కోర్టు సిబ్బంది పాల్గొనగా విద్యార్థుల ప్రదర్శన చూడచక్కగా, సృజనాత్మకతను కలిగి సందేశాత్మకంగా ఉన్నందుకు జడ్జి పిల్లలను ప్రశంసించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. నాటికలు చిత్ర లేఖనం తదితర కార్యక్రమాలు బాలబాలికలలో దేశభక్తి సంఘటిత శక్తి సమకూరుతాయని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహణలో పాలుపంచుకున్న అధ్యాపకులను న్యాయమూర్తి వాణి అభినందించారు.

# బుజబుజ నెల్లూరులో రచ్చబండ కార్యక్రమం

## రాష్ట్ర స్థాయి నుండి గ్రామస్థాయి వరకు 45 రోజులపాటు కోటి సంతకాల సేకరణ : ఆనం





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు 45 రోజులపాటు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 25వ డివిజన్ బుజబుజ నెల్లూరు నందు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ఉద్యమం సంతకాల సేకరణ కార్యక్రమం నెల్లూరు రూరల్ మండలం నాయకులు, కార్యకర్తలతో కలిసి సేకరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలకు 8వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యేటువంటి పరిస్థితుల్లో 3వేల కోట్ల రూపాయలతో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను శంకుస్థాపన చేయడం జరిగింది. అందులో 5 మెడికల్ కళాశాలలో పూర్తిస్థాయిలో ప్రారంభించారు. ఒక మెడికల్ కళాశాల అధ్యాపకుల నియమించకపోవడం వలన ప్రారంభం కాలేదు. మిగిలిన 11 మెడికల్ కళాశాలలో వివిధ దశల్లో నిర్మాణం జరుగుతూ ఉన్నాయి. ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వం ఈ 17 మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం చాలా దారుణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు, 25వ డివిజన్ బుజబుజ నెల్లూరు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక గ్రాండ్ ట్రంకు రోడ్డు గాంధీ బొమ్మ, కనకమహాలు కూడలి, కొత్త హాలు కూడలి, జేమ్స్ గార్డెన్, వెంకట రామాపురం తదితర ప్రాంతాలలో గురువారం పర్యటించారు. గ్రాండ్ ట్రంక్ రోడ్డులోని వివిధ ప్రాంతాలలో రోడ్డు ఆక్రమణలు తొలగించే ప్రక్రియను కమిషనర్ పర్యవేక్షించారు. డ్రైను కాలువలను దాటి ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా సంబంధిత విభాగాల సచివాలయ కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షపు నీరు అండర్ బ్రిడ్జిలు,రోడ్లపై చేరి వాహనాల రాకపోకలకు అడ్డంకిగా మారకుండా అన్ని ప్రధాన డ్రైన్ కాలువలతో పాటు అనుసంధాన కాలువల్లో పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్

# పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ వలన రవాణా రంగంలో కలిగే ప్రయోజనాలను తెలిపే పోస్టర్లను, బ్యానర్‌ను కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆవిష్కరించారు. గురువారం తిక్కన ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఈ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. జిఎస్టీ తగ్గింపు వలన ధరలు తగ్గిన బైక్‌లు, కార్లు వివరాలను రవాణాశాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సుమారు పదివేల నుంచి లక్ష రూపాయలకు పైగా ధరలు తగ్గినట్లు రవాణా శాఖ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎస్టీ కమిషనర్ కిరణ్‌కుమార్, రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ చందర్, ఆర్టీవో ఎండి మథాని, ఎంవిఐ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగంధం చెట్ల నరికివేత

▸ **కన్నీరు మున్నీరవుతున్న రైతు**



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండాయపాళెం పంచాయతీ మాసాయిపేట బీసీ కాలనీ సమీపాన గల గానుగపెంటపల్లి గ్రామానికి చెందిన రైతు నారాయణరెడ్డి తోటలో గుర్తుతెలియని వ్యక్తులు శ్రీగంధం చెట్లు నరికిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకొంది. వివరాల మేరకు.. రైతు నారాయణరెడ్డి తన తోటలో గత 35 ఏళ్లుగా శ్రీగంధం చెట్లు పెంచుతున్నాడు. గత మూడేళ్ల క్రితం 16 శ్రీగంధం చెట్లు నరికి తీసుకు ళ్లారు. ఈనెల 8న ఒక చెట్టును నరికి శ్రీగంధాన్ని చోరీ చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తాజాగా బు దవారం రాత్రి రెండు శ్రీగంధం చెట్లను నరికి అందులో ఒక చెట్టు దుంగలను తీసుకెళ్లారు. రూ.లక్షల విలువ చేసే శ్రీగంధం చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు స్వాహా చేస్తుండడంతో రైతు నారాయణరెడ్డి కన్నీరుమున్నీరుగా నిలపిస్తున్నాడు. పోలీసులు తగిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని వేడుకొంటున్నాడు.